జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 14 నవంబర్ 2026
పేజీలు : 8

బ్యాంకింగ్ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



రైతుల పంట రుణాల రీషె డ్యూల్‌కు చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సాంగిడిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు

నూతన శాఖ ప్రారంభం

నీటి లభ్యతకు అనుగుణంగా రబీ పంటల సాగు ప్రణాళిక రూపొందించాలి



ప్రత్యామ్నాయ పంటల సా గు వైపు రైతులను ప్రోత్స హించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) రాబోయే రబీ 2026-27 సీ జన్‌లో ప్రాజెక్టుల్లో నీటిల భ్యతను దృష్టిలో ఉంచు కుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.





సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి

పంట మార్పిడి, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జర్నలిస్టులు వాస్తవాలకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వార్తలు అందించాలి



సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి

పంట మార్పిడి, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 13 ,(ప్రజాజ్యోతి) పంటల సాగులో నీటి వినియోగాన్ని తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అవలంబించేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వీబి–జీ రామ్ జీ, భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించేలా చర్యలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలని, కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చూడాలన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు,



తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వీబి–జీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనిస్తూ, జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో ఉద్యానవన పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ



రాయితీలు, ప్రోత్సాహకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వందశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. వీబి–జీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులను చేపట్టి, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, డీఈఓ భోజన్న, డీపీఓ శ్రీనివాస్, సీపీఓ గంగారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, నీటిపారుదల శాఖ అధికారులు రాజేంద్రప్రసాద్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ డివిజన్‌లో 420 ప్రమోషన్లు సాధించాం

ఏఐటీయూసీ కృషి ఫలితమే కార్మికులకు ప్రమోషన్లు

యూనియన్ నాయకులు

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నిరంతర కృషి ఫలితంగా శ్రీరాంపూర్ డివిజన్‌లో వివిధ క్యాటగిరీలకు సంబంధించి 420 ప్రమోషన్లు సాధించినట్లు యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఆర్‌కే-5 గనిలో 102, ఆర్‌కే-7లో 77, ఆర్‌కేఎన్‌టీలో 32, ఎస్‌ఆర్‌పీ-3లో 57, ఐకే-1ఏలో 73, ఎస్‌ఆర్‌పీ ఓసీలో 43, ఐకే ఓసీపీలో 6, సీ.ఎస్.పీలో 6, వర్క్‌షాప్‌లో 10, స్టోర్స్‌లో 1, సివిల్‌లో 2, ఆడిట్‌లో 1, పర్సనల్ విభాగంలో 1, ఆర్‌జీఎన్ సివిల్‌లో 1 చొప్పున ప్రమోషన్లు వచ్చాయని వివరించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా యాజమాన్యంతో చర్చించి ఎస్‌ఆర్‌పీ ఓసీలో ఆరుగురు హెల్పర్లకు ప్రమోషన్లు సాధించడం ప్రత్యేక విజయమని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గనుల్లోని క్యాంటీన్లలో పనిచేస్తున్న కుక్‌లు, వెండర్లు, క్యాంటీన్



బాయ్‌లకు కూడా ప్రమోషన్లు కల్పించేందుకు యాజమాన్యాన్ని ఒప్పించినట్లు తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారం, వారికి మెరుగైన వసతుల కల్పన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని, భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 13 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు సంబంధిత అధికారులంతా కలిసి పని చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ లు గుర్తించి, ఆ ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేగ నియంత్రణలు, సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల వెంబడి అక్రమంగా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్లపై పశువులు సంచరించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పశువులు రోడ్లపైకి వదిలే యజమానులకు జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు తమ శాఖ పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, హెల్మెట్ లేని డ్రైవింగ్ చేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారి భద్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలన్నింటికీ పోలీసు శాఖ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు వాస్తవాలకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వార్తలు అందించాలి



జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి విలువల పరిరక్షణకు కృషి చేయాలి
కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): జర్నలిస్టులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వార్తల ప్రచురణలో నిష్పాక్షికత, నిజానిజాల పరిశీలనకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) మంచిర్యాల జిల్లా ఆత్మీయ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ఎ. భాస్కర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, ఎనగందుల రవీందర్, కేశెట్టి వంశీకృష్ణ, కాచం సతీష్, జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి తదితరులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, ప్రజా సమస్యలు, సమాజంలో జరిగే మంచి, చెడు పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. వాట్సాప్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం



విస్తరిస్తున్న నేపథ్యంలో వాస్తవాలను నిర్ధారించి వార్తలు అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై మరింత పెరిగిందన్నారు. వివాదాస్పద అంశాలపై వార్తలు రాసేటప్పుడు సంబంధిత అధికారుల వివరణ తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, ఆపద సమయంలో అండగా నిలవడం యూనియన్ల ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. వృత్తిపరమైన నైతిక విలువలు, పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేసినప్పుడే మీడియాపై ప్రజలకు విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు.డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ, సమాజంపై అవగాహన, సామాజిక స్పృహతో ప్రజలకు మంచి చేయాలనే సంకల్పం ఉన్నవారే పాత్రికేయ వృత్తిని ఎంచుకుంటారని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందులు ఎదురైనా సమాజ సేవే లక్ష్యంగా ఈ వృత్తిలో కొనసాగుతున్న పాత్రికేయులను అభినందించారు. కెమెరా లేదా సెల్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్టులు కాలేరని, వాస్తవాలను పరిశీలించి బాధ్యతాయుతంగా వార్తలు అందించేవారే నిజమైన పాత్రికేయులని స్పష్టం చేశారు. వార్తా సేకరణ కోసం ప్రయాణించే సమయంలో జర్నలిస్టులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం పట్ల కూడా బాధ్యతను



గుర్తుంచుకోవాలని కోరారు. చిన్న, పెద్ద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ మాట్లాడుతూ మహాసభలు కేవలం ఎన్నికల ప్రక్రియకు పరిమితం కాకుండా జర్నలిస్టుల సమస్యలు, వాటి పరిష్కారానికి చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించే వేదికలుగా ఉండాలన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి 75 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని, కులమతాలు, రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి నైతిక విలువల పరిరక్షణ కోసం సంఘం పనిచేస్తోందన్నారు. గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు గుర్తింపు, అక్రిడిటేషన్ కార్డుల సాధన కోసం సంఘం నిరంతరం పోరాడిందని గుర్తుచేశారు. సోషల్ మీడియా, కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య భద్రత కల్పించే అంశాలపై సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి:



జన్నారం,నవంబర్13(ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా సర్సాపూర్ మండలం చింతకుంట గ్రామం వద్ద విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం బ్రహ్మంగారి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ జన్నారం మండల కేంద్రంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ, మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం సమాజంలో అశాంతిని కలిగిస్తుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరాముల వెంకటేష్, నాగభూషణం, టీచర్ శ్రీధర్, విజయ్, శ్రీను, శేషు, శోభన్, వెంకటేష్, హరీష్, సాయి, పవన్, సతీష్, అంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు గుర్తించి బోరింగ్ మరమ్మతులు

తాగునీటి సమస్య పరిష్కారానికి

ఉపసర్పంచ్ చొరవ



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడిమండలంలోని ఖమన గ్రామపంచాయతీ పరిధిలో గల లోబడే వాడలో బోరింగ్ పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ వెంటనే స్పందించి బోరింగ్ మరమ్మతులు చేయించారు. దీంతో వాడ ప్రజలకు తాగునీటి కష్టాలు తొలగనున్నాయి. కొంతకాలంగా బోరింగ్ పనిచేయకపోవడంతో నీటి అవసరాల కోసం స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఉపసర్పంచ్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజల అవసరాలను గుర్తించి బోరింగ్ రిపేరు పనులు చేయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉపసర్పంచ్ లహుకుమార్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడమే తన లక్ష్యమని తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



జన్నారం,నవంబర్13(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. అంతకుముందు భారత తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అమరగుండ సతీష్ గౌడ్ ఇన్చార్జి లు తిరుపతి గౌడ్, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

ఎల్‌నినో ప్రభావంతో సాగునీరు, విద్యుత్ డిమాండ్‌పై ముందస్తు ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి లభ్యత, విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులను వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రబీ కార్యాచరణ ప్రణాళికతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, భూసేకరణ, ఉపాధి పనుల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పరిస్థితులను అంచనా వేసుకొని రబీ సీజన్‌కు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అర్హులైన కూలీలకు వి.బి.జి. రామ్ జీ పథకం కింద 125 రోజుల పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లాలో రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించేందుకు కార్యాచరణ రూపొంది స్తున్నామని కలెక్టర్ కె.హరిత తెలిపారు. పాఠశాలల్లో వసతుల కల్పన, భూసేకరణ, కూలీలకు ఉపాధి పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి పాల్గొన్నారు.

16న పిల్లల ప్రజావాణి

బాలల సమస్యలపై నేరుగా అర్జీల స్వీకరణ

విద్య, వైద్యం, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో ఈ నెల 16న సోమవారం ఉదయం 10.30 గంటలకు సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల హక్కుల ఉల్లంఘన, భద్రత, విద్య, వైద్యం, పోషకాహారం తదితర సమస్యలపై బాలబాలికల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్జీదారులైన పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను పాటిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

అధిక సాంద్రత పద్ధతితో పత్తిలో అధిక దిగుబడి సాధించవచ్చు

కోటపల్లి మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ



మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): పత్తి పంటలో అధిక సాంద్రత సాగు పద్ధతిని (హెచ్‌డీపీఎస్) పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని కోటపల్లి మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ తెలిపారు. కోటపల్లి మండలంలోని సర్వాయిపేట గ్రామంలో నూజీవీడు సీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి ఆయన హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ ఏడాది కపాస్ క్రాంతి పథకం కింద రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేసి, అధిక సాంద్రత సాగు విధానాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పద్ధతిలో సాధారణ సాగు విధానంతో పోలిస్తే ఎకరాకు మొక్కల సంఖ్యను పెంచి సాగు చేయడం ద్వారా అధిక దిగుబడికి అవకాశం ఉంటుందని వివరించారు. పంట ఎదుగుదలను నియంత్రించి, కొమ్మలు అధికంగా పెరగకుండా ఉండేందుకు మెపిక్వాట్ క్లోరైడ్ మందును వ్యవసాయ శాఖ సూచించిన విధంగా మూడు విడతల్లో పిచికారీ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.నూజీవీడు సీడ్స్‌కు చెందిన అర్మిత ఎన్‌సీఎస్ 2778 రకం అధిక సాంద్రత సాగు విధానానికి అనుకూలమైన విత్తన రకమని, రైతులు ఈ రకాన్ని వినియోగించి ఆధునిక సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజీవీడు సీడ్స్ టెరిటరీ మేనేజర్ రాజబాబు, మార్కెట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మనోజ్ కుమార్, సర్వాయిపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నేటి పిల్లలే రేపటి పౌరులు..

విద్యార్థులను భావిభారత పౌరులుగాతీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

జీఎం మునిగంటి శ్రీనివాస్

శ్రీరాంపూర్ సింగరేణి పాఠశాలలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా నవంబర్ 14న నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఈసారి సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగా శుక్రవారం శ్రీరాంపూర్ సింగరేణి పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాలు, బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై చేసిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు జీఎం మునిగంటి శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి జీవితంలో నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులను కేవలం విద్యావంతులుగానే



కాకుండా బాధ్యతాయుతమైన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులపై ఉందని అ న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పించాలని అన్నారు. ఈ ఏడాది జాతీయ బాలల దినోత్సవాన్ని 'మై డే.. మై రైట్స్.. మై ఫ్యూచర్' (నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్తు) అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, పోలీస్, వైద్యుడు, రైతు, స్పైడర్‌మ్యాన్ తదితర విభిన్న పాత్రల వేషధారణలతో ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలు సభికులను అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొండి క్రాంతి కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అనురాధ, అధ్యాపకులు, సింగరేణి ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ



అత్యవసర వైద్య సేవలపై పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లకు అవగాహన

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, క్రీడల సమయంలో ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే వైద్య సేవలపై పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లకు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల బాలుర పాఠశాలలోని కుందన్ సమావేశ మందిరంలో జిల్లాలోని పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లకు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, క్రీడలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరిగినప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్), అవసరమైన మందులు, వైద్య పరికరాలను పాఠశాలల్లో అందుబాటులో ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, ఆసుపత్రులు, వైద్య సదుపాయాల గురించి అవగాహన



కల్పించారు.అదేవిధంగా విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని గుర్తించడం, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను ముందుగానే గమనించడం, మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు తగిన సూచనలు, సహకారం అందించడం వంటి అంశాలపై వివరించారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం, డ్రగ్స్ దుష్ప్రభావాలు, వాటికి విద్యార్థులు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో గుండె స్పందన ఆగినప్పుడు ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే కార్డియో పల్మనరీ రిసుసిటేషన్ (సీపీఆర్) విధానాన్ని వైద్య బృందం ప్రత్యక్షంగా ప్రదర్శించి, దాని నిర్వహణ తీరును వివరించింది. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు, పీఈటీలు విద్యార్థులకు ప్రథమ చికిత్సతో పాటు ఆరోగ్య పరిరక్షణ అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాలను పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రాజేష్ యాదవ్, మానసిక వైద్యుడు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సునీల్, కోర్సు కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,



ఉపాధ్యాయులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, కోర్సు కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, జిల్లాలోని సుమారు 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు వైద్య బృందాలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. శిక్షణలో పొందిన అవగాహనను పాఠశాలల్లో విద్యార్థులకు చేరవేయడంతో పాటు, అత్యవసర సమయాల్లో ప్రాణరక్షణ చర్యలు చేపట్టేలా ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

గిన్నెరలో చేయూత పింఛన్ల పంపిణీ....



అదిలాబాద్ టౌన్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెర గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 17 మంది వితంతువులకు, ఒక ఒంటరి మహిళకు కలిపి మొత్తం 18 మందికి మంజూరైన పింఛను పత్రాలను గ్రామ సర్పంచ్ మెస్రం భీంరావ్ , పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా

ఈ నెల 19న పథకం ప్రారంభం.. గ్రామాలు, వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ

19 నుంచి 59 ఏళ్లలోపు తెలంగాణ వాసులకు అర్హత





ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.పథకం ప్రారంభం రోజే రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ, వార్డులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకో వాలని, వాటిపై కుటుంబ పెద్ద సంతకం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తెలంగాణకు చెందిన 19 నుంచి 59 ఏళ్లలోపు వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు, రెండు మున్సిపాలిటీల్లో ఈ నెల 19న పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామపంచాయతీ, వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డీఆర్డీవో దత్తారావు, ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తిరుపతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భీమన్న దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)ఖానాపూర్ పట్టణంలోని భీమన్న దేవుని శుక్రవారం సాయంత్రం శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ దర్శించుకున్నారు ఈ సందర్భంగా భీమన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక కౌన్సిలర్ నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్, నాయకులు దొనికేని దయానంద్, అంకం రాజేందర్, పంబాల భీమన్న, మేష సతీష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రీ సర్వే చేపట్టాలి

తప్పులకు, వివాదాలకు తావులేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 13 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పులు, వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం రీ సర్వే పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను సమీక్షించారు. రీ సర్వే పురోగతిపై రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సర్వే పరికరాలకు అదనంగా మరికొన్ని రోవర్లను త్వరలో సమకూర్చనున్నట్లు తెలిపారు.సర్వే పూర్తయిన అనంతరం రైతులకు భూముల వివరాలను తెలియజేయాలని, ఎలాంటి అపోహలు, వివాదాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే నిర్వహణతో పాటు రికార్డుల భద్రతకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల రీ సర్వే పూర్తయితే ప్రస్తుతం నెలకొన్న అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు భవిష్యత్తులోనూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియను తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు పెన్షన్‌తో ఆర్థిక భరోసా

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని ఖమన గ్రామ సర్పంచ్ గేడం సునీత, ఉప సర్పంచ్ లాహు కుమార్ అన్నారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వృద్ధులు, పేదలు, ఇతర అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతినెలా అందే ఆర్థిక సాయంతో లబ్ధిదారులకు జీవనోపాధిలో కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన వారు ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కారోబారి అశోక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల ఒత్తిడిని ఆత్మవిశ్వాసంతో అధిగమించాలి

విద్యార్థినులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): పరీక్షల సమయంలో విద్యార్థినులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళనను సమర్థవంతంగా అధిగమించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మానసిక ఆరోగ్య నిపుణులు సూచించారు. మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వనితా వాక్కు ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం ‘పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణ’ అనే అంశంపై మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగు వేణుకుమార్, జ్యోత్స్న చంద్రదత్, కవితా శ్రీనివాస్, డాక్టర్ అన్నపూర్ణ మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు డాక్టర్ ఎం. జ్యోతి, డాక్టర్ జి. అనూష పాల్గొని విద్యార్థినులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనకు గల కారణాలు, వాటిని అధిగమించే మార్గాలు, సమయపాలన, సానుకూల ఆలోచనలు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సునీత మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలను ఆత్మవిశ్వాసం, పట్టుదల, సానుకూల దృక్పథంతో ఎదుర్కోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ వహీదా మాట్లాడుతూ విద్యార్థినుల విద్యా ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాసర క్షేత్రం శిల్పకళ వైభవం

మూలా నక్షత్రం శుభముహూర్తంలో ప్రథమశిల స్థాపన పూజ
కృష్ణ శిలలతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి గర్భాలయ నిర్మాణం
30 కోట్ల దాతల విరాళం ఆరు నేలల్లో పనులు పూర్తి చేసేలా చర్యలు
ఆలయ ప్రాచీన సాంప్రదాయాలు ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా నిర్మాణ పనులు



బాసర నవంబర్ 13 (ప్రజా జ్యోతి) బాసర దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి అభివృద్ధిలో ఆలయ గర్భాలయాన్ని కృష్ణ శిలలతో పునర్ నిర్మించేందుకు శుక్రవారంమూలా నక్షత్రం శుభ ముహూర్తములో ప్రథమశిల స్థాపన పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు వేద పండితులు మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల నడుమ శాశ్వతంగా పూజా కార్యక్రమాలు జరగడంతో గర్భాలయ కృష్ణశిల నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి గర్భ ఆలయ నిర్మాణానికి దాతలు గా ముందుకు వచ్చారు హైదరాబాద్ కు చెందిన సురపనేని సునంద పద్మప్రియ దంపతులు ప్రథమ శిల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవస్థాన కార్యనిర్వణ అధికారి అంజనీ దేవి సమక్షంలో స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ ప్రధాన అర్చకుడు సంజీవ్ పూజారి సూచనలు నిర్ణయం మేరకు వైదిక బృందం సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమం నిర్వహించింది అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తులు ఆలయ వర్గాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక ఉత్సవాన్ని నింపింది

30 కోట్లతో కృష్ణశిలల తో నిర్మాణం

ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన గర్భగుడితో పాటు ఆలయ పరిసరాలలోని అలవేటి మండపం ప్రకార మండపాలను సైతం కృష్ణ శిలలతో ప్రారంభించనున్నారు ఇందుకోసం సురపనేని సునంద పద్మప్రియ దంపతులు 30 కోట్ల విరాళాన్ని అందిస్తున్నారు ఈ నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులను గోదావరి పుష్కరాల లోపు పూర్తిచేసేలా లక్ష్యం పెట్టుకున్నట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు నిర్మాణ నాణ్యత ప్రధానం ఇస్తూ ఆలయ పవిత్రకు భంగం కలగకుండా పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు ఆగమ శాస్త్రి నియమాలకు ప్రాధాన్యం బాసర ఆలయానికి ఉన్న చరిత్ర కు ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని పునర్నిర్మాణ పనులను శృంగేరి జగద్గురు ఆజ్ఞల మార్గదర్శకత్వానికి అనుగుణంగా చేపట్టనున్నారు ఆలయ సంప్రదాయాలకు ఆగమ శాస్త్ర నియమాలు వైదిక విధానాలను పూర్తిస్థాయిలో అనుసరిస్తూ నిర్మాణాన్ని కొనసాగించనున్నారు గర్భాలయ పునర్నిమానముతో పాటు మండ పాలు నిర్మాణం పూర్తయితే ఆలయ శిల్పకళ సౌందర్యం మరింత ఇనుమడించునుంది

ఆధ్యాత్మిక వైభవానికి కొత్త శోభ

తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు బాసర క్షేత్రాన్ని సందర్శిస్తూ అమ్మవారి నీ దర్శించుకుంటారు అక్షరాభ్యాసానికి ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంలో చేపట్టిన కృష్ణశిల గర్భాలయ నిర్మాణం భవిష్యత్తు లో ఆలయానికి మరింత ప్రత్యేక గుర్తింపును తీసుకురానుంది సమూల అభివృద్ధి పనుల్లో భాగంగా గర్భాలయ పునర్నిర్మాణం ప్రారంభం కావడంతో భక్తుల్లో హర్షాతిరేఖలు వ్యక్తం అవుతున్నాయి నిర్ణీత గడ వులో పనులు పూర్తయితే బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆల యం మరింత ఆధ్యాత్మిక శిల్పకళ వైభవాన్ని సంతరించుకొనుంది

105 మంది కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులుపంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ నవంబర్ 13(ప్రజాజ్యోతి)ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ 105 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహం ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల ముందుగానే రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించిందని తెలిపారు. అయినప్పటికీ రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కడెం ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి తో మాట్లాడి నీటిని విడుదల చేయించడం జరిగిందని వెల్లడించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ భూషణ్, ఆర్టీఏ సభ్యులు మల్లేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రమేష్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్, డైరెక్టర్ గొల్ల వెంకటేష్, స్థానిక సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో జన్నారం మండల వాసి దుర్మరణం.

రాంపూర్ గ్రామంలో విషాదం



జన్నారం,నవంబర్13 (ప్రజాజ్యోతి) తండ్రిని బస్సు ఎక్కిచ్చి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ కు బయలు దేరిన కొడుకు విగతజీవిగా మారడం కుటుంబంలో విషాదం నింపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుడిది రమేష్, విజయల కుమారుడు నవీన్ 20 హైదరాబాదులో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం స్వగ్రామం రాంపూర్ ఇంటికి వచ్చిన ఆయన గురువారం తిరిగి హైదరాబాద్ కు వెళుతున్నడు . తన తండ్రి రమేష్ కూడా హైదరాబాదుకు పనిమీద వస్తానని తెలిపాడు. తండ్రిని గురువారం రాత్రి 10 గంటలకు తాళ్ళపేటలో హైదరాబాద్ బస్సు ఎక్కించిన నవీన్ తన స్నేహితుడు మహ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం సిద్దు తో కలిసి ద్విచక్ర వాహనంపై రాత్రి పది గంటలకు హైదరాబాద్ కు బయలుదేరారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మేడ్చల్ సమీపంలోని తుర్కపల్లి వద్ద రివర్స్ తీసుకుంటున్న లారీకి బైక్ వెనుక వైపు నుంచి ఢీకొనడంతో నవీన్ అక్కడికక్కడే దుర్మరణం పాలు కాగా వెనుక కూర్చున్న సిద్దు కాలు విరిగింది . విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియడంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లారు. నవీన్ మరణ వార్త తెలియడంతో రాంపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

అర్హులకు చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: కాంగ్రెస్ నాయకులు



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో శుక్రవారం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అర్హులైన లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఉబైద్ బిన్ యాహియా (తారీక్), మొహమ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల సంక్షేమానికి చేయూత పెన్షన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. 15వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కన్నతల్లి లాంటి పుట్టిన నేల.. పరిహారం ఇచ్చినా తీరని వేదన...!

భూసేకరణ, పునరావాసంపై పెద్దపల్లి యువ ఇంజినీర్ రష్మి లోతైన పరిశోధన

నిర్వాసితుల జీవితాల్లో మార్పు కోసం రెండు కీలక ప్రతిపాదనలు

మంచిర్యాల, 13, నవంబర్ (ప్రజా జ్యోతి): కన్నతల్లి, పుట్టిన నేల ప్రతి ఒక్కరికీ ప్రాణంతో సమానం. ఎంత ఎదిగినా, ఎంతటి ఉన్నత హోదాలో స్థిరపడినా సొంత ఊరిపై, పుట్టిన నేలపై మమకారం ఎప్పటికీ చెరిగిపోదు. అలాంటిది పారిశ్రామిక అభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం కోసం సొంత ఊరిని, తరతరాలుగా జీవనాధారంగా ఉన్న భూమిని వదులుకోవాల్సి వస్తే ఆ బాధ వర్ణనాతీతం. భారీ పరిహారం, పునరావాసం, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వాలు, సంస్థలు హామీ ఇస్తున్నప్పటికీ భూసేకరణ ప్రక్రియ అనేకచోట్ల సవాలుగానే కొనసాగుతోంది. ఈ సామాజిక సమస్యను తన పరిశోధనాంశంగా ఎంచుకున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన సివిల్ ఇంజినీర్ రష్మి భూసేకరణ, పునరావాసం, నిర్వాసిత కుటుంబాల జీవన పరిస్థితులపై లోతైన అధ్యయనం చేశారు. పరిహారం అందించడం ఒక్కటే పరిష్కారం కాదని, నిర్వాసితులకు తిరిగి స్థిరమైన జీవితం కల్పించాల్సిన అవసరాన్ని తన పరిశోధన ద్వారా వివరించారు.

క్షేత్రస్థాయిలో మూడు దశల కుటుంబాలతో అధ్యయనం

ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం చేపట్టే భూసేకరణతో పాటు ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టే భూసేకరణ విధానాలను రష్మి పరిశీలించారు. భారీ పరిహారం అందుతున్నప్పటికీ అనేక కుటుంబాలు తమ నివాస ప్రాంతాలను విడిచిపెట్టి వెళ్లడానికి ఎందుకు ఇష్టపడటం లేదనే అంశంపై దృష్టి సారించారు. కేవలం నివేదికలు, రికార్డుల ఆధారంగా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవడం సాధ్యం కాదని భావించి క్షేత్రస్థాయిలో స్వతంత్ర అధ్యయనం చేపట్టారు. ఇందులో భాగంగా పరిహారం, పునరావాసంపై చర్చలు జరుపుతున్న కుటుంబాలు, ఇటీవల పునరావాస కాలనీలకు తరలివెళ్లిన కుటుంబాలు, కొన్నేళ్ల క్రితం పునరావాసం పొందిన కుటుంబాలను నేరుగా కలిసి వారి అనుభవాలు, సమస్యలను తెలుసుకున్నారు.

లక్షల పరిహారం వచ్చినా.. మారని బతుకులు

తరతరాలుగా తమకు అన్నం పెట్టిన భూమిని కోల్పోయి భారీ మొత్తంలో పరిహారం పొందినంత మాత్రాన కుటుంబాల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదని ఆమె గుర్తించారు. భూములు కోల్పోవడంతో జీవనోపాధి దూరమవుతుందనే భయం, సంస్థలు ఇచ్చిన హామీలు నెరవేరుతాయా లేదా అనే సందేహాలు నిర్వాసితుల్లో నెలకొన్నాయి. మరికొన్ని కుటుంబాలు పెద్ద మొత్తంలో పరిహారం పొందినా ఆ డబ్బును సమర్థవంతంగా నిర్వహించలేకపోయాయి. స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పాటు చేసుకోకముందే పరిహారం మొత్తాన్ని ఖర్చు చేసుకున్న సందర్భాలూ ఉన్నాయి.

గతంలో తమకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కష్టమో, నష్టమో స్వతంత్రంగా జీవించేవారమని, ఇప్పుడు ప్రతిరోజూ పని వెతుక్కుంటూ ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పరిహారం అందినా గతంలో ఉన్న సంతోషం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం ఇప్పుడు కనిపించడం లేదని పేర్కొన్నారు. కొత్త ప్రాంతాల్లో ఇళ్లు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ సొంత ఊరిలో ఉన్న సామాజిక అనుబంధాలు, ప్రేమానురాగాలు, వ్యక్తిగత స్వేచ్ఛను తిరిగి పొందలేకపోతున్నారని అధ్యయనంలో వెల్లడైంది. అంతేకాకుండా పునరావాస కాలనీల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హక్కులు, ప్రభుత్వ పథకాలు, అవసరమైన పత్రాలపై కూడా అనేక కుటుంబాలకు సరైన అవగాహన లేదని గుర్తించారు.





అనుభవాల ఆధారంగా అవగాహన కార్యక్రమాలు

ఈ సమస్యలకు పరిష్కారంగా రష్మి మొదటి ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. ఇప్పటికే పునరావాసం పొందిన కుటుంబాలతో త్వరలో పునరావాసం పొందనున్న కుటుంబాలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గతంలో పునరావాసం పొందిన వారి అనుభవాలను కొత్తగా భూములు కోల్పోనున్న కుటుంబాలతో పంచుకునేలా సమావేశాలు ఏర్పాటు చేయాలి. పరిహారం మొత్తాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా వినియోగించుకోవాలి, ఎంత పొదుపు చేయాలి, భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక భద్రత ఎలా కల్పించుకోవాలి, ప్రత్యామ్నాయ జీవనోపాధిని ఎలా ఏర్పాటు చేసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలి. పరిహారాన్ని సద్వినియోగం చేసుకున్న కుటుంబాల జీవన ప్రమాణాలు, అనవసర ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల పరిస్థితుల మధ్య వ్యత్యాసాన్ని వివరించాలని ప్రతిపాదించారు.

పునరావాసానికి ముందే నైపుణ్య శిక్షణ

రెండవ ప్రతిపాదనగా నిర్వాసిత కుటుంబాలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని సూచించారు. కొత్త ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన లేకపోవడం, ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం కూడా నిర్వాసిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలని గుర్తించారు. అందువల్ల పునరావాసానికి ముందుగానే స్థానిక ఉపాధి అవకాశాలను గుర్తించి, ఆయా రంగాల్లో శిక్షణ అందించాలి. తద్వారా కొత్త ప్రాంతాల్లో ఉద్యోగాలు, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ రెండు విధానాలను అమలు చేసిన సంస్థల్లో సానుకూల ఫలితాలు కనిపించినట్లు తన పరిశోధనలో పేర్కొన్నారు.

పరిహారంతో బాధ్యత తీరిపోదు

"పరిహారం పొందడం ఒక విషయం.. తిరిగి ఒక స్థిరమైన జీవితాన్ని నిర్మించుకోవడం మరో విషయం. పునరావాస ప్రక్రియ పరిహారం చెల్లింపుతో ముగిసిపోకూడదు" అన్నది రష్మి పరిశోధనలోని ప్రధాన సందేశం. భూసేకరణ చేపట్టే సంస్థలు పునరావాసం అనంతరం కూడా నిర్వాసిత కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులను పర్యవేక్షిస్తూ ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించాలని ఆమె సూచిస్తున్నారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన, సమాన అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించినప్పుడే నిజమైన పునరావాసం సాధ్యమవుతుందని రష్మి అభిప్రాయపడుతున్నారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు నిర్వాసితుల భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ఆమె పరిశోధన మార్గదర్శకంగా నిలుస్తోంది.

మందమర్రి బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు.

నాలుగు షాపుల్లో 101.5 లీటర్ల మద్యం పట్టివేత.. రూ.71 వేల విలువైన సరుకు స్వాధీనం.

మందమర్రి, నవంబర్ 13(ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణంలో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు దృష్టి సారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ రమేష్ పర్యవేక్షణలో ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నాలుగు బెల్ట్ షాపులను గుర్తించి, వాటి నుంచి 101.5 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.71 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.బెల్ట్ షాపుల నిర్వహణను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఐ రమేష్ హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, గ్రామాలు, కాలనీల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా వాటిని మూసివేయాలని సూచించారు. పదేపదే అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడితే కేసులతో పాటు బైండోవర్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.



ఎల్ నినో కరువు కాటు.. సగానికి పడిపోయిన పంట దిగుబడి!

నేలతల్లిని నమ్ముకున్న రైతన్నకు తీవ్ర నిరాశ

గాంధారి శివారులో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన ఏఈఓ స్రవంతి

'రైతు భరోసా' క్రాప్ బుకింగ్ యాప్‌లో నష్టం వివరాల నమోదు

నేరడిగొండ, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):ఆరుగాలం శ్రమించి, రైతన్న ఎంతో ఆశతో సాగుచేసిన పంటలను 'ఎల్ నినో' ప్రభావం కోలుకోలేని దెబ్బతీసింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వానాకాలం సాగులో పంట దిగుబడి ఏకంగా సగానికి సగం పడిపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటు న్నారు. కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు కావడంతో రైతుల మోట కన్నీరు ఆపడం ఎవరివల్ల కావడం లేదు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధారి శివారులో వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈఓ స్రవంతి మాట్లాడుతూ.. జిల్లాలోని కరువు మండలాల పరిధిలోకి వచ్చే గాంధారి శివారులో పంటల నష్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన



పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేస్తూ.. ప్రభుత్వ సహాయం అందించేందుకు 'రైతు భరోసా' క్రాప్ బుకింగ్ యాప్‌లో నష్టం వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం తమను ఆదుకుంటుందనే ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు ఈ సర్వే కొంతమేర ఊరటనిస్తోంది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆడేపు రవి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి' కథనానికి స్పందన.. వెలిగిన కుప్టి అండర్ బ్రిడ్జి!

--ప్రజా జ్యోతి కథనంతో కదిలిన కేఎన్ఆర్ సంస్థ.. లైట్ల ఏర్పాటు

నేరడిగొండ, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తున్న 'ప్రజా జ్యోతి' మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. మండలంలోని కుప్టి వద్ద జాతీయ రహదారి-44 అండర్ బ్రిడ్జి కింద వెలుతురు లేక వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై నవంబర్ 11న 'ప్రజా జ్యోతి'లో ప్రచురితమైన "టోల్ వసూళ్లపై శ్రద్ధ.. ప్రయాణికుల భద్రతపై నిర్లక్ష్యం" కథనానికి తక్షణ స్పందన లభించింది.వార్త ప్రచురితమైన వెంటనే స్పందించిన కేఎన్ఆర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు అండర్ బ్రిడ్జి వద్ద ప్రత్యేకంగా లైట్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ వెలుగులతో ప్రకాశిస్తూ.. ఇన్నాళ్లు



చిమ్మచీకటిలో ప్రయాణించిన వాహనదారులు, స్థానికులకు పెద్ద ఊరట లభించింది. సమస్యను వెలుగులోకి తెచ్చిన 'ప్రజా జ్యోతి' యాజమాన్యానికి, విలేకరికి మరియు వెంటనే స్పందించిన కేఎన్ఆర్ సంస్థకు స్థానికులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

సామ రూపేష్ రెడ్డి ఇంటికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) ఆత్మీయ తేనీటి విందు ఆదిలాబాద్ జిల్లా బేల మండ లం సాంగిడి గ్రామంలో ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ మే నేజింగ్ కమిటీ డైరెక్టర్ సామ రూపేష్ రెడ్డి నివాసానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా విచ్చేశారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి కుటుంబ సభ్యులు కలెక్టర్ కు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన తే నీటి విందులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి కు టుంబ సభ్యులతో కలెక్టర్ ఆప్యాయంగా ముచ్చటిం చారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. జిల్లా కలెక్టర్ తమ ఇంటికి విచ్చేసి ఆత్మీయ స మయం గడపడం పట్ల సా మ రూపేష్ రెడ్డి,కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు



తెలిపారు.

సిరికొండలో రేపు బాలల సభ..

బాలల హక్కులు, సమస్యలపై చర్చకు వేదిక..

సిరికొండ,నవంబర్ 13 (ప్రజా జ్యోతి) జాతీయ బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని సిరికొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నవంబరు 14న (శనివారం) బాలల సభ నిర్వహించనున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఈ సభ ప్రారంభం కానుంది. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం తదితర అంశాలపై చర్చించేందుకు ఈ సభ వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై బాలల సభను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ కోరారు.

భాజపా ఎస్సీ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బోండ్ల నారాయణ



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీమోర్చా కార్యవర్గ సభ్యుడిగా తనను నియమించినందుకు బోండ్ల నారాయణ హర్షం వ్యక్తం చే స్తూ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ సూచన మేరకు,జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందంతన నియామక విషయాన్ని రా ష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్ష లు శ్రీ కాంతి కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా, భాజపా తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు అనుమతితో తనకు ఈ బాధ్యతను అప్ప గించి నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తన నియామ కానికి సహకరిం చిన పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మా నందం, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్, రా ష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ రాం చందర్ రావుతో పాటు సహకరించిన పార్టీ ఇతర ముఖ్య నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు.గత అనేక సంవత్సరా లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న తాను, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రజాక్షేత్రంలో ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పని చేస్తూ, ఎస్సీ మోర్చా బలో పేతానికి, పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాన ని బోండ్ల నారాయణ తెలి పారు.

ఆదిలాబాద్ రిమ్స్‌కు అద నంగా 18 పీజీ వైద్య సీట్లు మంజూరు

జిల్లా కలెక్టర్ రాజర్షి షాను ఘనంగా సన్మానించిన రిమ్స్ వైద్య బృందం



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో వైద్య విద్య, వైద్య సేవలను మ రింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగా రిమ్స్‌కు అదనంగా 18 పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య సీట్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్‌తో పాటు వైద్యుల బృందం శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. పీజీ సీట్ల మంజూరుకు విశేష కృషి చేసిన కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.అదనపు పీజీ సీట్లతో రిమ్స్‌లో వైద్య విద్యావకాశాలు మెరుగుపడటంతో పాటు, భవిష్యత్తులో నిపుణులైన వైద్యుల తయారీకి, ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహద పడనుంది.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 13 ,(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా పథకం ద్వారా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే వినూత్నమైనదని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా పథకం అమల్లోకి వస్తుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నుంచి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. నవంబర్ 19న ప్రతి గ్రామంలో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు సేకరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, మండలాలు, డివిజన్లు, పట్టణ వార్డుల స్థాయిలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పథకం సమాచారం చేరేలా చూడాలన్నారు. ముందుగానే ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.కుటుంబ పెద్ద తమ కుటుంబానికి సంబంధించిన నామినీ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, ఒకరు లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించవచ్చని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కుటుంబానికి సంబంధించిన జీవిత బీమా కవరేజీ కోసం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. దరఖాస్తులో జిల్లా, మండలం, గ్రామం లేదా వార్డు వివరాలతో పాటు బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి ఆధార్ నంబర్లు సేకరించాలన్నారు. నామినీ పేరు, సంబంధం, ఆధార్ వివరాలతో పాటు ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలుగా ఉంటే వారికి కేటాయించే వాటా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుల డిజిటలైజేషన్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు సేకరించిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేసి, సంతకం చేసిన దరఖాస్తుల స్కాన్ ప్రతులను బీమా సంస్థకు పంపించాలని సీఎస్ సూచించారు. డిజిటల్ రికార్డుల్లోనూ కచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పథకం వివరాలు అందరికీ తెలిసేలా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ బీమా పథకం ప్రక్రియ పూర్తి చేసేందుకు గ్రామాల్లో అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు సమకూర్చుకోవాలని చెప్పారు. బీమా దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు అంతా డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సిపిఓ గంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి హుస్సేన్

కేజీబీవీ మావలలో బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) బాలల హక్కులు, వారి రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలపై విద్యార్థులకు అవ గాహన కల్పించడంతో పాటు, తమకు ఎదురయ్యే స మస్యలపై నిర్భయంగా స్పందించేలా వారిని చైతన్యపర చాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. హుస్సేన్ అన్నారు.బాలల దినోత్సవం--2026 సంద ర్భంగా శుక్రవారం ఆదిలాబా ద్‌లోని సెయింట్ జోసెఫ్ కా న్వెంట్ హైస్కూల్ ఎదురుగా ఉన్న మావల కస్తూర్బా గాం ధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, బాలల రక్షణ కు సంబంధించిన వివిధ చ ట్టాలు, విద్యా హక్కు,బాల్య వివాహాల నిషేధం, బాల కా ర్మిక వ్యవస్థ నిర్మూలన, బా లలపై జరిగే వేధింపులు, పోక్సో చట్టం తదితర అంశాల పై అవగాహన కల్పించారు. చట్టాలు కల్పిస్తున్న రక్షణ, న్యాయ సహాయం పొందే వి ధానాలను వివరించారు. విద్యార్థులు తమకు ఎదుర వుతున్న సమస్యలను కార్య క్రమంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారి సమ స్యలను అడిగి తెలుసుకు న్న న్యాయ అధికారులు, చ ట్టపరమైన పరిష్కార మార్గాలను వివరించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైనప్పుడు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగ ల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏ. అశోక్, చంద్రకాంత్ చౌదరి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉమేష్ ధోలే, న్యాయవాదులు, కేజీబీ వీ ప్రత్యేక అధికారి సువర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

జెఏసి-ఎన్ ఎచ్ఎన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో 32 రోజులుగా నిరవధిక సమ్మె

ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి తక్షణమే పరిష్కరించాలి

రెగ్యులరైజేషన్‌పై ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

జె ఏ సి-ఎన్ ఎచ్ ఎం ఆదిలాబాద్ విజ్ఞప్తి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ (ఎ న్ ఎచ్ ఎం) పరిధిలో పని చేస్తున్న సుమారు 17,000 మంది ఉద్యోగులు, 78 విభి న్న క్యాడర్లకు చెందిన కాం ట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉ ద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం గత 32 రోజులుగా నిరవధిక స మ్మె కొనసాగిస్తున్నారు.గత 21 సంవత్సరాలుగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో ప్ర జలకు నిరంతర సేవలంది స్తున్న ఉద్యోగులు నేటికీ ఉ ద్యోగ భద్రత లేకుండా, చాలీ చాలని వేతనాలతో జీవితా లను కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల విద్యా ఖర్చులు, కుటుంబ బాధ్యతలు, ఇంటి అద్దెలు, ఇతర ఆర్థిక భారాలతో ఉద్యోగుల కు టుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తు గు రించి ప్రభుత్వం కూడా ఆ లోచించాల్సిన అవసరం ఉంది. ఇన్ని సంవత్సరాల సేవల తర్వాత కూడా ఉద్యో గులకు శాశ్వత ఉద్యోగ భద్ర త లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల సమస్యలపై తక్షణమే స్పందించాలని జెఏసి -ఎన్ ఎచ్ ఎంఆదిలాబాద్ విజ్ఞప్తి చేస్తోంది. ముఖ్యమంత్రిప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత శాఖల ఉన్నతా ధికారులతో చర్చించి, ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపి, అన్ని 78 క్యాడర్ల ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కో రుతున్నారు.ఉద్యోగులు కోరుతున్నది విలాసవంతమైన జీవితం కాదని, తమ కష్టానికి తగిన గుర్తింపు అని పేర్కొన్నారు. కుటుంబాలను గౌరవంగా పోషించుకునే వేతనం, ఆత్మగౌరవంతో కూడిన ఉద్యోగ జీవితం, శాశ్వత ఉద్యోగ భద్రత మాత్రమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రెగ్యులరైజేషన్‌పై స్ప ష్టమైన లిఖితపూర్వక హా మీ, కార్యాచరణతో కూడిన నిర్ణయం వచ్చినప్పుడేసమ్మె విరమణపై నిర్ణయం తీసు కుంటామని ఉద్యోగులు తమ వైఖరిని తెలియజేస్తు న్నారు.ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వేలాది ఎన్, ఎచ్ ఎం, ఉద్యోగుల కుటుంబాల్లో న్యాయం, భరోసా, ఆనందం నింపాలని కోరారు. బానిసలుగా ఉద్యోగాలు చేయడం కాదు, ఆత్మగౌరవంతో కూడిన ఉద్యోగ జీవితం కావాలి.78 క్యాడర్లు ఒకే డిమాండ్ 17,000 మంది ఉద్యోగులు ఒకే పోరాటం రెగ్యుల రైజే షన్ సాధించే వరకు ఐక్య పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు.



మాతాశిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

నవజాత శిశువులకు మెరు గైన వైద్యం అందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) జిల్లాలో మాతాశిశు మరణాలను పూర్తిస్థాయిలో నియం త్రించేందుకు వైద్యాధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగై న వైద్య సేవలు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో త క్షణ చికిత్స అందేలా నిరం తర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం రిమ్స్ ఆసుప త్రిని సందర్శించిన జిల్లా కలె క్టర్, చిన్నపిల్లల విభాగంలో ని మెడికల్ నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎంఎన్ఐసీయూ)లో నూత నంగా ఏర్పాటు చేసిన ఆధు నిక ఇంక్యుబేటర్లు, వార్మర్ పరికరాల పనితీరును స్వ యంగా పరిశీలించారు. నవజాత శిశువుల ప్రాణాలను కాపాడటంలో ఆధునిక వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ద్వారా శిశువులకు మరింత మెరుగైన వైద్య సంరక్షణ అందిం చేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. మాతాశిశు మరణాల నివా రణకు వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ సూచించారు. గర్భిణుల ఆరోగ్య పరి స్థితిని ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని, హైరిస్క్ గర్భ ధారణ కేసులను ముందు గానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రసవానికి ముం దు, ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లీబిడ్డలకు అవసరమైన వైద్య సంరక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు అనంతరం రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి పై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. ప్రసూతి, గర్భకోశ విభాగాలను సందర్శించి, అక్కడ చికిత్స పొందు తున్న రోగులకు అందుతున్న వైద్య సదుపా యాలు, మౌలిక వసతులను పరిశీ లించారు. అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమా ణాలతో పూర్తి చేయాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాతాశిశు మరణాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, రిమ్స్‌లో వైద్య సదు పాయాల మెరుగుదల, ఆధునిక పరికరాల వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ వైద్యాధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నవజాత శిశువుల సంరక్షణలో ప్రత్యే క శ్రద్ధ వహించాలని సూ చించారు. ప్రజలకు మెరుగై న వైద్య సేవలు అందించ డంలో రిమ్స్ కీలక పాత్ర పో షించేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథో డ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాధన, సం కల్ప్ ప్రాజెక్టు రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ తనిగై నాథన్, వైద్యులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పా ల్గొన్నారు.



గిరిజన గూడేల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు డిజిటల్ సదుపాయాలు కల్పించాలి

ఐటీడీఏ పీఓ మంద మకరందు







నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 13 ,(ప్రజాజ్యోతి) గిరిజన గూడేల సమగ్రాభివృద్ధికి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి, గిరిజనుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు ఆదేశించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ఆధునిక సాంకేతిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.శుక్రవారం కడెం మండలంలోని చిట్యాల, గోండుగూడ గిరిజన గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని గిరిజనులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వీబీజీ రామ్ జీ పథకం కింద జాబ్ కార్డుల జారీ, ఉపాధి పనుల కల్పనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి జాబ్ కార్డు అందించాలని, వారికి నిరంతరాయంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకం నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక గిరిజన ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధన తీరు, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. డిజిటల్ విద్యాబోధనకు వీలుగా వారం రోజుల్లోగా పాఠశాలలో టీవీ, ఇంటర్నెట్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా డిజిటల్ విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఐటీడీఏ పీఓ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా 'పిల్లల ప్రజా వాణి'

ఈ నెల 16న కలెక్టరేట్‌లో ప్రజావాణి

పిల్లలు, తల్లిదండ్రులు తమ సమస్యలను నేరుగా తెలి యజేయవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) పిల్లల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ సోమవా రం ఉదయం 10:30 గంటల నుంచి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి' కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూ పించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా సంరక్షణ అవసరమైన పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచే సుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, పోషకాహారం, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, బాలల భి క్షాటన, వేధింపులు తదితర సమస్యలపై బాధితులు త మ అర్జీలను నేరుగా అధికా రులకు సమర్పించవచ్చని తెలిపారు.పిల్లల సమస్య లను అత్యంత ప్రాధాన్యత తో పరిగణనలోకి తీసుకొని, సంబంధిత శాఖల అధికారు ల సమన్వయంతో పరిష్కా రానికి చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతా మని, పిల్లల భద్రత, సంక్షే మం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వేధింపులు జరిగినా, వారి హక్కులకు భంగం కలిగినా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావా లని సూచించారు. అత్యవ సర పరిస్థితుల్లో పిల్లల సహాయం కోసం ఉచిత చైల్డ్ హె ల్ప్‌లైన్ నంబర్ 1098ను సంప్రదించాలని కలెక్టర్ కో రారు.ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో రవి, డీఆర్డీఏ అధికారి రవీం దర్ రాథోడ్, డీపీవో రమేష్, పీడీ మెప్మా రాజు, డీసీపీవో రాజేంద్రప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సం స్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభకు కొదవలేదు

విద్యతో పాటు సాంస్కృతి క, క్రీడా కార్యక్రమాలకు ప్రా ధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) విద్యార్థులు చదువుతో పా టు సాంస్కృతిక, క్రీడా కార్య క్రమాల్లోనూ చురుకుగా పా ల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం బేల మండలంసొంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో నిర్వహించిన సాంస్కృతిక కా ర్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పుస్తక జ్ఞా నంతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలి పారు. వీటి ద్వారా విద్యార్థు ల్లో ఆత్మవిశ్వాసం, నాయక త్వ లక్షణాలు, సృజనాత్మ క త పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లోనూ అపారమైన ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్య అం దుతోందని అన్నారు. ప్రభు త్వం కల్పిస్తున్న మౌలిక స దుపాయాలు, డిజిటల్ వి ద్యా అవకాశాలను విద్యార్థు లు సద్వినియోగం చేసుకో



వాలని సూచించారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఒ క లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో నిరంతరం శ్ర మిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతి భను ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ వారి విద్యా భ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పాఠశాలలో విద్యా



ప్రమాణాలు, నిర్వహణ పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాడి సుదర్శన్, గ్రామ స ర్పంచ్ భూపతి రెడ్డి, ఉప స ర్పంచ్ జిమ్మ శేఖర్, ఎంపీడీ ఓ మహేష్, డిప్యూటీ తహ సీల్దార్ వామన్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు శాఖల సమన్వయంతో విస్తృత అవగాహన

మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్‌తో కలిసి బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, మహిళా, శిశు సంక్షేమ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికలు అనారోగ్య సమస్యలతో పాటు మానసిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, వారి భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. బాలికలు విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత చదువులు చదివి స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల్య వివాహాల సమాచారం అందిన వెంటనే సంబంధిత బాలబాలికలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం విధించే శిక్షలను వివరించాలని అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగబోతున్నట్లు



తెలిసినా, ఇప్పటికే జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5 నుంచి 16 వరకు పాఠశాలల్లో, 17 నుంచి 26 వరకు ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 27న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, 28 నుంచి డిసెంబర్ 21 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి



రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ బాల్య వివాహాలకు సంబంధించి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, రెవెన్యూ, మహిళా, శిశు సంక్షేమ, పోలీస్ శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

బిర్సా ముండా జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

15న జిల్లా కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

భారీ సంఖ్యలో తరలిరావాలి: కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి, జన జాతీయ గౌరవ దివస్ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. ఈ నెల 15న ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆదివాసీ విప్లవ వీరుడు, గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చరిత్రను భావితరాలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన పెద్దలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి







రైతుల పంట రుణాల రీషె డ్యూల్‌కు చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సాంగిడిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు

నూతన శాఖ ప్రారంభం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) గ్రామీణ ప్రజలు, రైతుల ఆర్థి కాభివృద్ధిలో బ్యాంకులు కీల క పాత్ర పోషిస్తాయని, సాం గిడి పరిసర గ్రామాల ప్రజలు నూతనంగా ప్రారంభించిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శుక్రవారం బేల మండలం సాంగిడి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కలెక్టర్ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరువ కావడం వల్ల రైతులు, మహిళా సంఘాలు, కూలీలు, చిరువ్యాపారులకు ప్రయోజ నం కలుగుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు తెరిచి పొదుపు అలవాటు చేసుకో వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయం, రాయితీ రుణాలు పొందేందుకు బ్యాంకు ఖాతాలు అవస రమని తెలిపారు. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంటరుణాలు పొందాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన వర్షాలు కురవక పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, రైతులను ఆదుకు నేందుకే బేల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించామని కలెక్టర్ పేర్కొన్నారు. పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వేలు నిర్వహి స్తున్నారని, నష్టపోయిన ప్రతి ఎకరా వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారని తెలిపారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు బ్యాంకుల ద్వారా పొందిన పంట రుణాలను రీషె డ్యూల్ చేసేందుకు అవస రమైన చర్యలు చేపడుతు న్నామని స్పష్టం చేశారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ అప్పారావు, శాఖ మేనేజర్ రోహిత్ శర్మ, సర్పంచులు భూపతిరెడ్డి, అశోక్ ఠాక్రే, నాయకులు రఘుకుల్ రెడ్డి, రూపేష్ రెడ్డి, బాలచందర్, నాయబ్ తహసీల్దార్ వామన్, బ్యాంకు సిబ్బంది, గ్రామ స్థులు పాల్గొన్నారు.

నీటి లభ్యతకు అనుగుణంగా రబీ పంటల సాగు ప్రణాళిక రూపొందించాలి

ప్రత్యామ్నాయ పంటల సా గు వైపు రైతులను ప్రోత్స హించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) రాబోయే రబీ 2026-27 సీ జన్‌లో ప్రాజెక్టుల్లో నీటిల భ్యతను దృష్టిలో ఉంచు కుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, ఉ ద్యాన పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూ చించారు.శుక్రవారం హైద రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో వ్యవ సాయ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు, విద్యాశాఖ, విద్యా మౌలిక సదుపాయాలు,భూ సేకరణ, వీధి కుక్కల నియం త్రణ, వికి-జి రామ్ జి పనుల పురోగతిపై సీఎస్ సమీ క్షించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ నుంచి ఈ సమావేశంలో పాల్గొ న్నారు.రైతులకు నీటి లభ్యతను బట్టి పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని, పంటల వైవిధ్యీకరణతో పాటు సూక్ష్మ సేద్య పద్ధతుల ను ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు. రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు, ఖరీఫ్ ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించిన రైతులకు సై తం కనీస మద్దతు



ధరతో పాటు క్వింటాలుకు రూ. 5 00 బోనస్ అందేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలన్నా రు.ప్రభుత్వ పాఠశాలల్లో వి ద్యార్థుల హాజరును ఎఫ్ ఆర్ ఎస్ విధానం ద్వారా ప ర్యవేక్షిస్తూ కనీసం 90 శాతా నికి పెంచాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు డిజిటల్ అభ్యసన వేదికలను వినియోగించుకోవాల న్నారు.రూసా 2.0, పీఎం ఉషా, సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 11 వేల కోట్లతో చేపట్టిన 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను, రూ. 1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్



స్కూళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదే శించారు. సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాం తాల్లో కుక్కలను గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించా లనిసూచించారు. వికిజిరామ్ జి పథకం కింద నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాలువల శుభ్రతతో పాటు ఇతర పనులను సకాలంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదే శించారు.ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పా ల్గొన్నారు.

తవక్కల్ పాఠశాలకు మున్సిపల్ నోటీసులు

రామకృష్ణాపూర్,నవంబర్(ప్రజా జ్యోతి): పట్టణంలోని తవక్కల్ పాఠశాల యాజమాన్యానికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పాఠశాల నిర్వహణకు సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, భవన నిర్మాణ అనుమతులను ఏడు రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. గడువులోగా పత్రాలు సమర్పించకపోతే అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు

ఈ నెల 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా కల్పించాలి: కలెక్టర్లకు ఆదేశం



మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): భారతదేశంలోనే తొలి సారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్న తాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధి త శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, కార్యాచరణపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుల, ప్రాంత, వర్గ భేదాలకు అతీతం గా తెలంగాణ రాష్ట్రానికి చెందిన 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్దకు ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామా ల్లో ఒకేసారి పథకాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ప్రణాళి క రూపొందించినట్లు తెలిపారు. అదే రోజు నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సేకరించాలని ఆదేశించారు.ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో అమలయ్యే ఈ పథకానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పథకం విధివిధానాలు, అర్హతలు దరఖాస్తు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ పథకం వివరాలు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా ప్రణాళిక అధికారి పాపయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఉత్కంఠభరితం





అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు పోటీ.. 267 మంది జర్నలిస్టుల ఓటింగ్

మంచిర్యాల 13, నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభతో పాటు జిల్లా కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ఉత్కంఠభరిత వాతావరణంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాలులో ముందుగా జిల్లా తృతీయ మహాసభ నిర్వహించగా, మహా సభ అనంతరం జిల్లా కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది జాయింట్ సెక్రెటరీ, 15 ఎగ్జిక్యూటివ్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం అయింది.జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు స్థానిక యూనియన్ నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పలు పదవులకు పోటీ అనివార్యమైంది. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు అభ్యర్థులు బరిలో నిలవడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. మొత్తం 267 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు.

జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు:

అధ్యక్ష పదవి: ఆకుల రాజు, పురెళ్ల లక్ష్మణ్ పోటీపడ్డారు.

ఉపాధ్యక్ష పదవులు (మూడు స్థానాలు): బోనగిరి కుమారస్వామి, చిలువేరి నర్సయ్య, దబ్బెటి తిరుపతి, మద్దెల సంజీవ్, మనోజ్ కుమార్ పాండే, పిట్ట రాజేందర్, కేశెట్టి సంతోష్ కుమార్ బరిలో నిలిచారు.

కార్యదర్శి పదవి: అలుగువెల్లి రమేష్ రెడ్డి, బిరుదుల దేవరాజ్, కలువల శ్రీనివాస్ పోటీలో ఉన్నారు.

కోశాధికారి పదవి: ఎండీ సలాముద్దీన్, నెరెళ్ల రమేష్, టి. రవి రాజ్ పోటీపడ్డారు.దండేపల్లి, జన్నారం, బెల్లంపల్లి, చెన్నూరు, వేమనపల్లి, కోటపల్లి తదితర దూర ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులకు ముందుగా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఎన్నికల అధికారి రవీందర్ మరో ఇద్దరు పరిశీలకుల సహకారంతో చేపట్టి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావడం, కీలక పదవులకు పోటీ నెలకొనడంతో మీడియా వర్గాల్లో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. శుక్రవారం రాత్రి వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగడంతో అభ్యర్థులు, జర్నలిస్టుల్లో ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్య క్షులు భూపాల్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాల ని అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు గ త ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐ టి యు)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డి మాండ్ చేశారు. సిఐటి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సెమినార్ లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి కేంద్రంలో అధికారం లోకి వచ్చిన ఈ 13 సంవత్సరాల కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం అనుభ విస్తున్న కార్మిక చట్టాలను ని ర్వీర్యం చేసి కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్ల రూపంలో తీసుకు వచ్చిందని అన్నారు. లేబర్ కో డ్లను వెంటనే రద్దు చేయాల ని డిమాండ్ చేశారు. స్కీంల ను బలోపేతం చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేత నం 42 వేల రూపాయలు ఇవ్వాలని చట్టబద్ధ సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఆదిలాబాద్‌లో మూతపడ్డ సీసీఐ పరిశ్రమను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్స రాలు గడిచిన వాటిని అమలు చేయకుండా కాలయాప న చేస్తుందని ఎద్దేవా చేశారు. వెంటనే కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని భారత కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కార్మికులందరికీ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాల ని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1 2 3 తేదీలలో ఢిల్లీ ఆక్యుపై మార్చ్ టూ పార్లమెంట్ కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నామని దానికి కార్మిక వర్గం అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్య క్షురాలు పి జయలక్ష్మి మా ట్లాడుతూ ప్రభుత్వాలు స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబ ర్ 15 నుండి తె లంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు అంద రూ సమ్మెలోకి వెళ్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఇకనైనా కార్మిక వ్య తిరేక విధానాలను విడనా డాలని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కార్మిక వర్గం నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుంద ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, కోశాధికారి కే సునీత, ఉపా ధ్యక్షులు దర్శనాల మల్లేష్, అగ్గిమల్ల స్వామి, ఎస్ నవీ న్ కుమార్, సహాయ కార్య దర్శిలు ఎం సుజాత, రేసు సురేందర్, పండుగ ప్రచన్న, దర్శనాల నగేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం సుజాత, సిరిగి రి దశాంత్, డి సునీత, పెరిక దేవదాస్, విద్య, జ్యోతి, పుష్పలత, ఇంద్రజ్, స్వర్ణలత, కుషవర్త విజయ, తదితరులు పాల్గొన్నారు.

వీవో భవనానికి భూమి పూజ.



లక్షేట్టిపేట, నవంబర్ 13(ప్రజాజ్యోతి): మండలంలోని పాత కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని వీవో భవనానికి సర్పంచ్ దుమ్మని సత్తన్న శుక్రవారం టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సంఘం సభ్యులు గుర్తించాలన్నారు. సమాజంలోని పేదరికాన్ని రూపుమాపే క్రమంలో పొదుపు సంఘాల సేవలు ఎంతో ముఖ్యమన్నారు. మహిళల సంఘాలు బలోపేతం అవుతే మొత్తం సమాజానికే మేలు జరుగుతుందని వివరించండి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పదండి రవి, వార్డ్ సభ్యులు బేక్కం సృజన్, రేగుంట హరీష్, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, సీసీ జనార్దన్, వీవో సభ్యులు సూరం శిరీష, బిరుదుల రాజ్యలక్ష్మి, లావణ్య, యూత్ అధ్యక్షులు శ్రీ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గత కొన్ని ఏళ్ల నుండి పెండింగ్ లో ఉన్న సిర్పూర్ (టి) బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన ఆల్ ఇండియా మహిళ కార్యదర్శి బి. అధిత



నవంబర్13,సిర్పూర్- టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ సిర్పూర్(టి)లో గత 30 సంవత్సరాల నుండి బస్టాండ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మెయిన్ రోడ్ లోని ప్రైవేట్ వ్యాపార సముదాయాలలో ఆగుతూ నాన్న ఆస్తులు పడుతున్నారని ప్రయాణికుల సౌకర్యం కోసం వారు పడుతున్న అవస్థలను వెంటనే దృష్టిలో ఉంచుకొని సిర్పూర్(టి)లో బస్టాండ్ నిర్మాణానికి ప్రతి పదనలు చేసి ప్రజల సౌకర్యాలు కోసం వెంటనే సిర్పూర్(టి)లో బస్టాండ్ నిర్మించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా కార్యదర్శి బి. ఆదిత

కంపెనీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీరాంపూర్ ఏరియా విజయకేతనం

జట్టు సభ్యులను అభినందించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): మందమర్రి ఏరియా వేదికగా నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ టోర్న మెంట్‌లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు విజేతగా నిలిచింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీలో మణుగూరు జట్టుపై శ్రీరాంపూర్ జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన మణుగూరు జట్టు 86 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం 87 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీరాంపూర్ జట్టు కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. కంపెనీ స్థాయిలో అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించిన శ్రీరాంపూర్ క్రికెట్ జట్టు సభ్యులను ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ సింగరేణి కీర్తి ప్రతిష్ఠలను చాటేలా శ్రీరాంపూర్ క్రీడాకారులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందిస్తాం

ఎమ్మెల్యే కోవా లక్ష్మి

364 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు పత్రాల పంపిణీ



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా పెన్షన్లు అందిస్తామని ఎమ్మెల్యే కోవా లక్ష్మి భరోసా ఇచ్చారు. తిర్యాణి మండలంలో కొత్తగా మంజూరైన 364 మంది పెన్షన్ లబ్ధిదారుల కు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్నవారు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా పెన్షన్ల కోసం 473 మంది దరఖాస్తు చేసుకోగా, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం 364 మందిని అర్హులుగా గుర్తించి పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హత ఉండి పెన్షన్లు రాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో నాగేష్, తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంతాజీ జయంతి వేడుకల నిర్వహణకు కార్యాచరణ



15న వాంకిడిలో గాండ్ల తెలికుల సంఘం సమీక్ష సమావేశం

ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి మహర్షి శ్రీ సంత్ శిరో మణి సంతాజీ జగ్నాడే మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు ఈ నెల 15న సమీక్ష సమావేశం నిర్వహించ నున్నట్లు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హెచ్. సందీప్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు వాంకిడిలోని సంతాజీ సంఘ భవనం లో సమావేశం జరగనుం దని వెల్లడించారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల నిర్వహణ, ఊరేగింపు, సభా ఏర్పాట్లు, భక్తుల కు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించి కార్యాచరణ రూపొందిం చనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి జిల్లాలోని గాండ్ల తెలికుల కుల బాంధవులు, గ్రామ, మండల కమిటీల సభ్యులు, పటేల్‌లు తప్పనిసరిగా హాజ రుకావాలని కోరారు. వేడుకల విజయవంతా నికి ప్రతి ఒక్కరూ తమ సూచనలు, సలహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కుల బాంధవులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని సందీప్ పిలుపునిచ్చారు.

చింతలమానేపల్లి మండలం దిందా గ్రామ శివారులో దారుణం నాలీలో పసికందు మృతదేహం

గోలక్ష్మి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు పవర్ లో వదిలిపెల్లిన పసి పాప కుక్కలు లాగడంతో వెలుగులోకి ఘటన

ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బహిర్భూమికి వెళ్లిన గ్రామస్తులకు కుక్కలు పసి పాప పై దాడి చేయడానికి గమనించారు:బి వారు ఘటన స్థలానికి చేరుకోనేలోపే కుక్కల దాడిలో పాప మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు:

ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు, కొద్ది కందను వదిలి వెళ్లిన గుర్తుతెలియ వ్యక్తుల కోసం గాలింపు:



నవంబర్13,సిర్పూర్-టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గం చింతల మానేపల్లి మండలంలోని దిందా గ్రామంలో హృదయ విషా ద కరన ఘటన చోటు చేసుకుంది దిందా గ్రామ శివారులో గురువారం కవర్ లో చుట్టి పసిపా పను గోలక్ష్మీ సమీపం లోని నాలిలో పడేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు. కుక్కలు లాగడంతో వెలుగులోకి ఘటన పాపపై కుక్కలు దాడి చేయడంతో ఆ పసిపాప అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బహిర్భూమికి వెళ్లిన గ్రామస్తులకు కుక్కలు పసిపాపపై దాడి చేయడాన్ని గమనించారు.ఘటన స్థలానికి చేరుకునే లోపే పసి పాప మృతి చెందినట్లు స్థానికులు గమనించారు. పాప కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు పేర్కొన్నారు. అసలు ఈ పసిపాప ఎవరు? ఇక్కడ వదిలి వెళ్ళిన వారు ఎవరు? ఏ పరిస్థితులు వదిలి వెళ్లారు. అనే విషయాలు తెలియాల్సి ఉంది.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పసికందును వదిలి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. దిందా ఘటనపై కేసు నమోదు చేసి సీసీ పూటేజి పరిశీలిస్తున్న పోలీసులు

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో రాష్ట్ర తొలి విడతగా మిత్రులైన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలతో

అత్యవసర సమావేశంలో పాల్గొన్న ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆదిత

నవంబర్13,సిర్పూర్-టి కానిస్టేన్సీ కరెస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి 001నియోజకవర్గ ఇండియా కాంగ్రెస్ మహిళ నాయకురాలు, జాతీయ కార్యదర్శి బి. అధిత హైదరాబాద్ గాంధీభవన్ కు చేరుకొని లో మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు కలకలాంబతో మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. అనంతరం రాష్ట్రంలో తొలి విడతగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుతో సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజకీయ జాతీయ అంశాలకు సంబంధించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ,రాష్ట్ర, జిల్లా, నాయకులతో



అత్యవసర సమావేశం లో పాల్గొని రాజకీయా అంశాలకు సంబంధించిన పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలని నిర్వహించడం జరిగిందని ఆల్ ఇండియా మహిళా కార్యదర్శి బి అదిత అన్నారు.

చేయూత పెన్షన్ అను సద్వినియోగం చేసుకోవాలి అర్హులైన ఫించన్ దారులకు సూచించిన సిర్పూర్(టి)ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు





నవంబర్13,సిర్పూర్-టి కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని పెంచికల్పేట్ మండల కేంద్రంలో ఈ రోజు మండల సర్వసభ్య సమావేశం అనంతరం 232 మందికి మంజూరైన కొత్త చేయూత పెన్షన్లను పంపిణీ చేసిన సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు, వితంతువులు, అదేవిధంగా ఒంటరి మహిళలకు ఈ విడత కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెన్షన్ దారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

సిర్పూర్ (టి)బస్టాండ్ నిర్మాణ మంజూరు ప్రక్రియ ముందడుగు

ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి. అదిత సమర్పించిన వినతి పత్రంపై స్పందించిన ఆర్టీసీ ఎండీ కార్యాలయం

సిర్పూర్(టి) బస్టాండ్ నిర్మాణ ప్రతిపాదనకు బోర్డ్ ఆమోదం తీసుకొని ఆ నిర్ణయాన్ని సమావేశ మినిట్స్ లో నమోదు చేసి త్వరలో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం:

ఆల్ ఇండియా జాతీయ మహిళా కార్యదర్శి బి. అదిత:

నవంబర్13,సిర్పూర్-టి కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:---కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి 001 నియోజకవర్గం హెడ్ క్వార్టర్ సిర్పూర్ (టి)మండలంలో 20 సంవత్సరాలకు పైగా సిర్పూర్(టి)బస్టాండ్ కు ప్రయాణికులు ప్రవేట్ వ్యాపార సముదాయాలలో రోడ్డుపై బస్సుల కొరకు వేచి చూస్తున్నారని ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని సిర్పూర్ (టి) లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ఆల్ ఇండియా మహిళా కార్యదర్శి బి.అదిత సమర్పించిన వినతి పత్రంపై ఆర్టీసీ ఎండీ కార్యాలయం స్పందించిందని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి ఆదిత మాట్లాడుతూ. సిర్పూర్(టి)లో బస్టాండ్ నిర్మాణ నికి ప్రతిపదన ను బోర్డు ఆమోదం తీసుకొని నిర్ణయాన్ని మినిట్స్లో నమోదు చేసి, త్వరలో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆర్టీసీ ఎండీ కార్యాలయ అధికారులు తెలిపారని ఆలిండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి. అదిత తెలిపారు.



సజ్జనార్ కు షాక్...

హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అనూహ్యమైన రీతిలో భారీ ప్రక్షాళనకు తెరలేపింది. ఒకేసారి 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జారీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో అత్యంత ప్రధానంగా చెప్పుకోవాల్సిన అంశం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్కు ఎదురైన భారీ షాక్. అత్యంత కీలకమైన ఫోకల్ పోస్టు లో కొనసాగుతున్న 1996 బ్యాచ్ అధికారి సజ్జనార్ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, ప్రాధాన్యత తక్కువగా ఉండే తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనర గా బదిలీ చేశారు. అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బాధ్యతలు అప్పగించినప్పటికీ, సజ్జనార్ వంటి కీలక అధికారిని లూప్ లైన్ తరహా విభాగానికి పంపడం వెనుక ప్రభుత్వ అంతర్గత వ్యూహాలు బలంగా పనిచేశాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.మరోవైపు, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న 2001 బ్యాచ్ అధికారి అకున్ సబర్వాల్కు ప్రభుత్వం అత్యంత కీలకమైన పవర్ఫుల్ పోస్టింగ్ ఇచ్చి తన ప్రాధాన్యతను చాటుకుంది. అకున్ సబర్వాల్ను రాష్ట్ర శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ గా నియమించడంతో పాటు, కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ విభాగాల అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. ఇక సజ్జనార్ స్థానంలో కొత్త హైదరాబాద్ పోలీస్ కమిషనర్గా 1995 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు శాంతిభద్రతల విభాగం డీజీపీగా పనిచేసిన ఆయన, గతంలో రాచకొండ కమిషనర్గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో ఇప్పుడు రాజధాని శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నారు.ఈ ప్రక్షాళనలో భాగంగా అవినీతి నిరోధక శాఖ , నిఘా, ఆర్టీసీ, పౌరసరఫరాల విభాగాల్లోనూ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి చారు సిన్హాను పూర్తిస్థాయి ఏసీబీ డీజీగా నియమిస్తూనే, సీఐడీ డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు కొనసాగించింది. మల్టీజోన్-1 ఐజీగా ఉన్న ఎస్. చంద్రశేఖర్ రెడ్డిని ఏసీబీ డైరెక్టర్గా బదిలీ చేసింది. అలాగే గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డీజీపీగా ఉన్న డాక్టర్ అనిల్ కుమార్ను టీజీఎస్ఆర్టీసీ ఎండీగా నియమించగా, ఆర్టీసీ ఎండీగా ఉన్న వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్గా మార్చింది. ఇక సివిల్ సప్లైస్ కమిషనర్గా ఉన్న ఎం. స్టీఫెన్ రవీంద్రను కొత్తగా ఏర్పాటైన తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్గా నియమించగా, మహిళా భద్రత విభాగం డీజీపీగా డాక్టర్ సౌమ్య మిశ్రా, జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా బాధ్యతలు చేపట్టనున్నారు.గ్రేహౌండ్స్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్, మల్టీజోన్-1 ఐజీగా కార్తికేయ వంటి సమర్థులైన అధికారులను కీలక స్థానాల్లో నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసు వ్యవస్థపై తన పట్టును మరింత బిగించినట్లయింది. త్వరలో జరగబోయే పాలనాపరమైన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పర్యటనల నేపథ్యంలోనే ఈ భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టమవుతోంది. కొందరు అధికారులకు లూప్ లైన్ పోస్టింగ్లతో షాక్ ఇస్తూనే, అకున్ సబర్వాల్, మహేష్ భగవత్, చారు సిన్హా వంటి అధికారులకు కీలక విభాగాల పగ్గాలు అప్పగించడం ద్వారా రాష్ట్ర శాంతిభద్రతలు, అవినీతి నిరోధక చర్యల్లో ప్రభుత్వం సరికొత్త వేగాన్ని ఆశిస్తోందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

2028 జూన్ 2 నాటికి కోహెడ మార్కెట్

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల అవసరాలు, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. హైదరాబాద్ శివారులోని రంగారెడ్డి జిల్లా కోహెడలో ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని దాదాపు 239 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ మార్కెట్ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఆసియాలోనే అత్యంత ఆధునిక ప్రమా?కలతో కూడిన పండ్ల మార్కెట్గా దీనిని తీర్చిదిద్దుతున్నారు.తాజాగా ఈ ప్రాజెక్ట్ పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీచించిన ఆయన, నిర్మాణ పనులకు సంబంధించి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఈ మెగా ప్రాజెక్ట్కు